# ఎన్నికలు పకడ్బందీగా జరగాలి

**జిల్లా ఎన్నికల అధికారి అద్వైత్‌కుమార్‌సింగ్**



మహబూబాబాద్, ప్రభాతవార్త

ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలు పకడ్బందీగా జరగాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం పోలింగ్‌కు సంబందించిన సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంను

8 పేజీలో




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 08, మే 2024 | 16 పేజీలు


- రాహుల్ ప్రధాని కాబోతున్నారు..
- ఢిల్లీలో మోదీని, తెలంగాణలో కేసిఆర్‌ను బండకేసి కొట్టండి
- ఓరుగల్లు నగరంలో త్వరలోనే అండర్ డ్రైనేజీ నిర్మిస్తాం
- మామునూరు ఏయిర్‌పోర్టు పునరుద్దరిస్తాం
- ఔటర్‌రింగ్ రోడ్డు పనులు పూర్తి చేస్తాం
- కాజీపేట రైల్వే డివిజన్ చేస్తాం
- ఓరుగల్లు ప్రజలకు సీఎం రేవంత్ పిలుపు

వివరాలు 5లో..



# ఢిల్లీ ఎర్రకోటపై మూడు రంగుల జెండా

**కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించండి**

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ / వరంగల్

మే 13న జరుగు పార్లమెంట్ ఎన్నికల్లో ఢిల్లీలో మోడిని తెలంగాణలో కేసిఆర్‌ను ఓడించడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని ఢిల్లీ ఎర్రకోటపై మూడు రంగుల జెండా ఎగురబోతుందని రాహుల్‌గాంధీ ప్రధాని గాంధీ కాబోతున్నారని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మోడి, కేసిఆర్ చీకటి ఒప్పందాన్ని తెలంగాణ ప్రజలు గుర్తించారని ఢిల్లీలో మోడిని, తెలంగాణలో కేడి కేసిఆర్‌ను బండకేసి కొట్టాలని ఓరుగల్లు పార్లమెంట్ ప్రజలకు పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం సాయంత్రం హన్మకొండ చౌరస్తాలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి ఓరుగల్లు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్రంలో పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్ర విభజనల హామీలను విస్మరించి కేంద్ర ప్రభుత్వ ఆస్తులను సంస్థలను ప్రైవేటు కార్పొరేట్ సంస్థల అధిపతులైన ఆదాని, అంబాలనీలకు కట్టబెట్టారని మోడి ప్రభుత్వంపై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. దేశంలోని రైతంగాన్ని మోడి మోసం చేసి నల్ల చట్టాలను తీసుకొచ్చారని అన్నదాతలు తిరగబడితే నల్ల చట్టాలను రద్దు చేశారని సంవత్సరానికి రెండు కోట్ల ఇస్తానన్న మోడి నిరుద్యోగులను నిండాముంచారని ప్రతి నిత్యవసర వస్తువుపైన జీఎస్టీ పేర పన్నులు విధించారని శ్రీరామున్ని పేటెంట్‌గా మార్చుకొని దేశ ప్రజలను ఓట్లు అడుగుతున్నారని, సెక్యులర్‌గా ఉన్న భారతదేశాన్ని మతవిద్వేశాలు



2లో..



# బీఆర్ఎస్‌కు మానుకోట పార్లమెంట్‌లో ఎదురుగాలి

- వర్గపోరుతో కొట్టుమిట్టాడుతున్న బీఆర్ఎస్ నేతలు
- గతంలో కవిత చేసింది ఏమి లేదంటూ ప్రజల్లో విస్తృత ప్రచారం
- గిరిజన ఎంపి అయి ఉండి గిరిజనులను పట్టించుకోలేదంటూ ఆరోపణలు
- ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ వెనుకంజ

మహబూబాబాద్, ప్రభాతవార్త

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ పార్లమెంట్‌లో బిఆర్ఎస్ పార్టీకి ప్రస్తుతం ఎదురుగాలి వీస్తుంది. పార్లమెంట్ పరిధిలో వర్గపోరుతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో పార్టీ వర్గాలు ఆలోచనలో పడ్డాయి. గత ఐదు సంవత్సరాలు ఎంపిగా కొనసాగి పార్లమెంట్ పరిధిలో ఏ ఒక్క నియోజకవర్గానికి



# దంచికొట్టిన వాన

8లో..

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఈదురు గాలులతో వర్షం
- ఎక్కడికక్కడ నిలిచిన వరదనీరు
- పలు చోట్ల విరిగిన చెట్టు కొమ్మలు
- విద్యుత్ వైరు తెగిపడి కరెంట్ అంతరాయం
- కల్లాలో తడిసిన ధాన్యం
- రాలిన మామిడి పండ్లు, ఆందోళనలో రైతులు

వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :

వేసవి తాపంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఉమ్మడి జిల్లా వాసులకు బిగ్ రిలీఫ్ లభించింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం అకాల వర్షం

# ఎన్నికల అస్త్రం, కాజీపేట జంక్షన్

**ఓట్ల కోసం హామీలు..**
**ఓట్ల తరువాత చోద్యపు చూపులు**
**ఏళ్ళ తరబడి నెరవేరని చిరకాల వాంఛగా..డివిజన్**
**విభజనచట్టం (కోచ్‌ఫ్యాక్టరీ) అమలుపై ఒత్తిడేది..?**
**కాజీపేటకు రాజకీయ ప్రాతినిధ్యం లేకపోవడంతోనే..**

కాజీపేట, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్రంలో హైద్రాబాద్ తరువాత రెండవ అతిపెద్ద మహానగరమైన వరంగల్ నగర కేంద్రంలో గత కాజీపేట జంక్షన్..ఎన్నికల అస్త్రంగా మారింది. ఎన్నికల వేళ..కాజీపేట జంక్షన్ పేరు సైరన్‌లా మార్మోగుతుంది. అన్ని రాజకీయ పార్టీలకు కాజీపేట జంక్షన్ పేరును వాడుకోవడం సర్వసాధారణంగా మారింది. తెలంగాణ ఉద్యమానికి ముందు నుంచే కాజీపేట జంక్షన్ కేంద్రంగా అనేక ఉద్యమాలు కొన సాగాయి. ఉద్యమంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించు కున్నాం..కానీ కాజీపేట జంక్షన్ పరంగా చేపట్టిన ఉద్యమ డిమాండ్లు మాత్రం ఏళ్ళ తరబడి నెరవేరడం లేదు. సమస్యలు ఉంటేనే ఉద్యమాలు అన్నట్లు..కాజీపేట జంక్షన్ అభివృద్ధి చెందకపోవడమే రాజకీయ పార్టీలకు ఉద్యమ ఆవాసంగా మారిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

**కాజీపేట జంక్షన్‌పై..హామీల వర్షం..**

ఉత్తర, దక్షిణాది వారధిగా రైల్వే శాఖకు పెద్ద ఎత్తున ఆదాయం సమకూరుస్తున్నా..వేలాది మంది ప్రయాణీకులకు సేవలందిస్తున్నా.. కాజీపేట జంక్షన్ అభివృద్ధికి నోచుకోవడం లేదు. ఏ ఎన్నికలు వచ్చినా..అన్ని రాజకీయ పార్టీలు కాజీపేట జంక్షన్‌పై ఫోకస్ చేస్తాయి. తమ ఎన్నికల ప్రచారంలో కాజీపేట జంక్షన్‌ను డివిజన్‌గా చేయి స్తామని, కోచ్‌ఫ్యాక్టరీని సాధిస్తామని హామీలు ఇస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. గత ఎమ్మెల్యే ఎన్నికల్లో..ప్రస్తుతం జరుగనున్న



లోకసభ ఎన్నికల ప్రచారంలో ఈ హామీలు కూడా ప్రధాన పాత్రను పోషిస్తున్నాయి. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు పోటా పోటీగా కాజీపేట జంక్షన్‌పై హామీలు ఇస్తూ ప్రచారం చేస్తున్నారు. ఇదిలా ఉండగా గత ఎన్నికల్లో సైతం కాజీపేట జంక్షన్ పరంగా ఇచ్చిన హామీ లను నెరవేర్చ లేకపోయారు. దీంతో హామీలు ఇస్తారు..ఆ తరువాత చోద్యపు చూపులు చూస్తా రంటూ జిల్లా వాసులు మండి పడుతున్నారు.

**కాజీపేటకు రాజకీయ ప్రాతినిధ్యం లేకపోవడంతోనే..**

కాజీపేట పట్టణంలో 47,48,61,62,63 డివిజన్లు ఉన్నాయి. వరంగల్, హనుమకొండ, కాజీపేట పట్టణాలను ట్రై సిటీ అని పిలుస్తారు. ఈ ట్రైసిటీలోని వరంగల్, హనుమకొండ ప్రాంతాలతో పోలిస్తే కాజీపేటను అన్ని రంగాలతో పాటు రాజకీయ రంగంలో కూడా చిన్నచూపు చూస్తుంటారు. కేవలం ఉద్యమాలకు, ఓట్లకు మాత్రమే ఉపయోగపడే విధంగా రాజకీయ పార్టీలు కాజీపేట పట్టణ పరంగా తమ వ్యూహాన్ని అమలు చేస్తుంటాయి. దీంతో ఏళ్ళ తరబడి రాజకీయ పార్టీల అధిష్టానాన్ని ప్రభావితం చేసే నాయ కులు లేని ప్రాంతంగా కాజీపేట పట్టణం తయారైంది. రాజకీయ ప్రాతినిధ్యం లేక పోవడంతోనే కాజీపేట జంక్షన్ పరంగా నెలకొన్న డివిజన్, కోచ్‌ఫ్యాక్టరీ సాధన సమస్యలను తీర్చుకోలేకపోతున్నామనే అభిప్రాయాలు వ్యక్తమ వుతు న్నాయి. ఆయా పార్టీలకు ప్రాతినిధ్యం వహి స్తున్న కార్పొరేటర్లు కాజీపేట జంక్షన్ కేంద్రంగా రాజకీయం చేయలేకపోతున్నారు. కాజీపేటలో నెలకొన్న అనైక్యత కూడా ఏళ్ళ తరబడి నెలకొన్న సమస్యలను తీర్చుకోలేని పరిస్థితి నెలకొందని పేర్కొంటున్నారు. ఇదిలా ఉండగా కాజీపేట జంక్షన్ పరిరక్షణ సమితి, తెలంగాణ జేఏసీ వంటి ప్రజా సంఘాలు అప్పు డప్పుడు చేస్తున్న ఉద్యమాలు, సమావేశాలు, పత్రికా ప్రకటనలు కాజీపేట జంక్షన్ డివిజన్, కోచ్ ఫ్యాక్టరీ సాధనా సమస్యలపై రాజకీయ పార్టీలు స్పందించేలా చేస్తున్నాయి. అలాగే మీడియా కూడా ఎప్పటి కప్పుడు కాజీపేట జంక్షన్ డివిజన్, కోచ్‌ఫ్యాక్టరీ డిమాండ్‌ను లైవ్‌లో ఉంచు తుంది. ఫలితంగా ప్రదాన సమస్యలు నెర వేరకున్నా ఫిట్‌లైన్, వ్యాగ న్‌షెడ్ నిర్మాణం చేపట్టడం జరిగింది.

**రానున్న కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలి**

**కర్ర యాదవరెడ్డి (కాజీపేట జంక్షన్ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు)**



ఈ నెల 13వ తేదీన జరిగే లోకసభ ఎన్నికల తరువాత ఏర్పడనున్న కేంద్ర ప్రభు త్వంపై తెలంగాణ ఎంపీలు కలిసికట్టుగా ఒత్తిడి పెంచి కాజీపేట జంక్షన్‌ను డివిజన్‌గా ఉన్నతీ కరించే చేసుకోవాలి. తెలంగాణ రాష్ట్ర విభజన చట్టంలో ప్రకటించిన కోచ్‌ఫ్యాక్టరీని సాధించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సీఎం నేతృత్వంలో కోచ్‌ఫ్యాక్టరీ సాధన ప్రయత్నాలు జరుగాలి. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు కాజీపేట జంక్షన్ డివిజనన సాధన, కోచ్‌ఫ్యాక్టరీ సాధనపై పూర్తి స్థాయిలో ప్రయత్నాలు చేయాలి. కోచ్‌ఫ్యాక్టరీ సాధనతో వేలాది మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాది లభి స్తుంది. డివిజన్ ఉన్నతీకరణతో కాజీపేట రూపు రేఖలు మారుతాయి. కాజీపేట జంక్షన్ కేంద్రంగా పలు నూతన రైళ్ళ ప్రయాణం జరుగాలంటే తప్ప నిసరిగా డివిజన్‌గా ఎదుగాల్సిందే. ఇప్పటికైనా రాజకీయ పార్టీలు కాజీపేట జంక్షన్‌ను ఎన్నికల అస్త్రంగా కాకుండా..తెలంగాణలో అతిపెద్ద రవాణా వ్యవస్థగా పరిగణించి సమస్యల సాధన కోసం కృషి చేయాలని కోరుతున్నాం.

# మోడల్ పోలింగ్ కేంద్రాలను ఆకర్షనీయంగా తీర్చిదిద్దాలి

**-జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగ పద్మజ**

పరకాల, మే 7, ప్రభాతవార్త



మోడల్ పోలింగ్ కేంద్రాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగపద్మజ అధికారులను ఆదేశించారు. మంగళవారం పరకాల తహసీల్దార్ కార్యాలయంలో ఎంపిడీవో, పెద్ది అంజనేయులు, మున్సిపల్ కమిషనర్ నర్సింహులతో పోలింగ్ కేంద్రాల్లో కల్పించాల్సిన సౌకర్యాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటిసారి ఓటును వినియోగించుకోవడానికి పోలింగ్ కేంద్రానికి వచ్చే యువత కోసం ప్రాధాన్యాన్ని తెలిపే వాల్ రేటింగ్ చిత్రాలను ఏర్పాటు చేయాలన్నారు. పట్టణంలోని వెలమవాడ మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల పోచారంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలను మాడల్ పోలింగ్ కేంద్రాలుగా తీర్చి దిద్దాలని సూచించారు. ఈ సమావేశంలో అడిష నల్ డిఆర్‌డివో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# అకాల వర్షం... రైతుకు శాపం

**-అకాల వర్షానికి నేలకొరిగిన వరి పంట..**
**-కొనుగోలు కేంద్రాలలో తడిసిన వడ్లు, మిర్చి**
**-ఈదురుగాలులకు నేలమట్టమైన మామిడి తోటలు**

గణపురం, మే 7, ప్రభాతవార్త



మండలంలోని గత రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు మండలంలోని వరి పంటలు పూర్తిగా నేలకొరిగాయి. మండల వ్యాప్తంగా వరి పంట కోతకు వచ్చిన సమయానికి రెండు మూడు రోజులలో కోతలకు రైతులు సిద్ధమవ్వగా ఈదురుగాలులతో కూడిన వర్షం పడడంతో వరి పంట మొత్తం నెలమట్టమయింది. 4నెలల పాటు కష్టపడి పండించిన పంట నెలమట్టమవడంతో రైతన్నలు ఆవేదనకు గురవుతున్నారు. కొన్ని గ్రామాలలో వరి పంటను కోసి కొనుగోలు కేంద్రాలలో ఆరపెట్టినప్పటికీ అకాల వర్షానికి పూర్తిగా తడిసి ముద్దయ్యాయి.అదేవిధంగా మామిడి తోటలో కాయలన్నీ ఈదురు గాలులకు నేలమట్ట మయ్యాయి. ఈ సంద ర్భంగా రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ మాట్లాడుతూ అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యం మిర్చి తడిసినప్పటికీ అధి కారులు కొనుగోలు చేయాలని రైతులకు కొనుగోలు కేంద్రాలలో ఇబ్బం దులు లేకుండా చర్యలు తీసు కోవాలని రైతులు కోరు తున్నారు.

# బిఆర్‌ఎస్‌కు మానుకోట పార్లమెంట్‌లో ఎదురుగాలి

మొదటి పేజీ తరువాయి :


ఇండస్ట్రియల్ పరిశ్రమలు తీసుకరాలేక పోయిందని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని యువకులు సైతం చర్చించు కుంటున్నారు. ఎన్నికల సమీపిస్తున్న వేళ ఇతర పార్టీలో ప్రచారంలో జోరందుకుంటే బిఆర్‌ఎస్ మాత్రం వెనుకంజలో ఉంది. ప్రస్తుత ఎన్నికల సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా పార్టీలో బయటపడుతున్న స్కామ్‌లు, పార్టీ నుండి విడిచిపోతున్న నేతలు, స్వయాన పార్టి అధినేత కూతురు సైతం జైలుపాలు కావడంతో పాటు పార్టీ అధినేతకు జనాదరణ తగ్గడంతో మహబూబాబాద్‌పార్లమెంట్ పరిధిలో కూడా బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థికి గడ్డుపరిస్థితి నెలకొంది. జిల్లాలో గిరిజనులు అధికంగా ఉన్న ప్రాంతం కావడంతో గిరిజన ఎంపి అయి ఉండి కూడా గిరిజనులకు కూడా న్యాయం చేయలేకపోయిందని పలువురు ఆరోపిస్తున్నారు. గిరిజనులకు పోడుభూమి పట్టాలు నామమాత్రంగానే ఇచ్చి చేతులు దులుపుకున్నారనే అపవాదు మూటగట్టుకుంది. అంతేగాకుండా గిరిజనులపై కేసులు పెట్టించి జైలుకు కూడా పంపించారనే విమర్శలున్నాయి. గత పాలనలో జిల్లాలో బిఆర్‌ఎస్ నేతలు చేసిన అవినీతి, అక్రమాలు కూడా కవిత ప్రచారానికి ఆటంకం కలిగిస్తు న్నాయి. ప్రస్తుతం బిఆర్‌ఎస్ పరిస్థితి ముందు నొయ్యి వెనుక గొయ్యి అన్న చందంగా తయారైందని ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు. పార్టీలో నెలకొన్న అంతర్గత కుమ్ములాటల వల్ల ఇతర నాయకులు నామ మాత్రంగానే ప్రచారంలో



పాల్గొంటు న్నారు. ఇన్ని అవరోధాల మధ్య జరుగబోయే ఎన్నికల్లో బిఆర్‌ఎస్ అభ్యర్థి మాలోతు కవిత నెగ్గకరావడం కష్టమేనని సొంతపార్టీ నేతలు బహిరంగంగానే చర్చించు కుంటున్నారు.

# నేలరాలిన మామిడి కాయలు

నడిగూడెం,మే07, ప్రభాతవార్త :
రెండు రోజులుగా వీస్తున్న ఈదురుగాలులకు మండలంలోని వివిధ గ్రామాలలో మామిడి కాయలు నేలరాలాయి. రామాపురం, నడిగూడెం, చెన్నకేశవాపురం, కరివిరాల, రత్నవరం, శ్రీరంగాపురం, తెల్లబెల్లి తదితర గ్రామాలలో మామిడి కాయలు నేలరాలడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆరుగాలం కష్టించి మామిడి తోటలను సాగుచేయగా ఈదురు గాలులకు కోలుకోలేని దెబ్బ తగిలిందని, మామిడి తోటల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం కూడా వీచిన ఈదురుగాలులకు పలు చోట్ల చెట్లకొమ్మలు విరిగి పడ్డాయి. ఇండ్లపై రేకులు లేచిపడ్డాయి. ఉద్యానవన శాఖ అధికారులు మామిడి తోటలను పరిశీలించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం చెల్లించాలని రైతు సంఘం నాయకులు ఏనుగుల వీరాంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు.



# రైతాంగాన్ని ఆదుకుని వ్యవసాయ రంగాన్ని పరిరక్షించాలి

అనంతగిరి, ప్రభాతవార్త :
ఆది, సోమవారాలలో వచ్చిన అకాల ఈదురుగాలులు, వర్షాల కారణంగా రైతాంగం పరిస్థితి మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా దయనీయంగా తయారైందని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు అన్నారు. ఓ పక్క వర్షాల వలన కళ్లాలు, ఐకేపీ కేంద్రాలు, మార్కెట్‌లలో ఉన్న ధాన్యం తడిసి పోగా, మరోపక్క ఈదురుగాలుల వల్ల మామిడికాయలు రాలిపోయి రైతులకు తీవ్ర నష్టం కలిగిందని తెలిపారు. అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ నేటికి తోటలను సందర్శించడం, నష్టాన్ని అంచనా వేయకపోవడం బాధ్యతా రాహిత్యమని విమర్శించారు. జరిగిన పంట నష్టాన్ని ప్రభుత్వం తక్షణమే అంచనా వేసి నష్టపరిహారాన్ని చెల్లించి రైతాంగాన్ని ఆదుకుని వ్యవసాయ రంగాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేశారు.

# ప్రజాస్వామ్య సాధనలో పౌరుల ఓటుహక్కే కీలకం

## -జిల్లా స్వీప్ నోడల్ అధికారి వినోద్‌కుమార్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ప్రజా స్వామ్యంలో ప్రతీఓటు ముఖ్యమే అని జిల్లా స్వీప్ నోడల్ అధికారి వినోద్‌కుమార్ అన్నారు. మంగళవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య సాధనలో భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన ఓటుహక్కు ఎంతో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్‌శాతాన్ని పెంచేందుకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని తెలిపారు. ఓటుహక్కు కలిగిన ప్రతీ ఒక్కరు బాధ్యతగా తమ ఓటును వేయాలని కోరారు. పోలింగ్ శాతంలో జనగామ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని ఆకాంక్షించారు. అనంతరం ఓటుప్రాముఖ్యత, వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం నోడల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లాలో వడగండ్ల వర్ష బీభత్సం

## - ఈదురుగాలు వడగండ్లతో దెబ్బతిన్న మామిడితోటలు

## - తరిగొప్పుల కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యం

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జనగామ జిల్లా వ్యాప్తంగా మంగళవారం సాయంత్రం ఆకాశం చీకట్లు కమ్ముకొని ఒక్కసారిగా ఈదురుగాలు, ఉరుములు మెరుపులలతో కురిసిన వర్షం బీభత్సం సృష్టించింది. జనగామ జిల్లాకేంద్రంతోపాటు పలు మండలాల్లో ఉరుములు మెరుపులు, ఈదురుగాలులకు మామిడికాయలు నేలరాలాయి. జనగామ పట్టణంలో ఈదురుగాలులు, వడగండ్ల వర్షంతో పలుచోట్ల చెట్లు విరిగి విద్యుత్‌తీగలపై పడడంతో విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. అలాగే జనగామ మండలం పెద్దరామన్‌చర్ల గ్రామానికి చెందిన విష్ణువర్ధన్‌రెడ్డికి చెందిన 13ఎకరాల మామిడితోట ఈదురుగాలులు వడగండ్ల వర్షంతో కాయలు నేలరాలి నష్టం వాటిల్లింది. అదేవిధంగా తరిగొప్పుల మండలకేంద్రంలోని రైతు తాటి శ్రీనివాస్‌కు చెందిన మామిడి తోటలోని కాయలు పదిరోజుల్లో సంతకు తరలిస్తామనే తరుణంలో ఈదురుగాలులకు నేలరాలి నష్టం వాటిల్లింది. మండలకేంద్రంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయ్యింది. దీంతో రైతులు ఆరుగాలం కష్టించిన ధాన్యం వడగండ్ల వర్షం రూపంలో నష్టం మిగిల్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని విజ్ఞప్తిచేస్తున్నారు.

# కల్లుగీత కార్మికుడి కుటుంబానికి చేయూత

రఘునాథపల్లి, మే 7 ప్రభాతవార్త :

మేము మా గౌడ్ అన్న సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇటీవల కులవృత్తిని నమ్ముకుని జీవిస్తున్న కల్లుగీత కార్మికుడు బూరుగు భిక్షపతి గౌడ్ (60) అనే గీత కార్మికుడు చెట్టుపై నుంచి పడి మృతిచెందిన విషయం తెలిసిందే. మంగళవారం రఘునాథపల్లి మండలం మాదారం గ్రామంలో ఆ కుటుంబ సభ్యులకు మేము మా గౌడ్ అన్న సంక్షేమ సంఘం నుంచి ఆర్థికసాయం అందించారు. త్వరలో మండల వ్యాప్తంగా గీత కార్మికులను ఆదుకునేందుకు మా స్వచ్ఛంద సంస్థ ద్వారా ఆర్థికసాయం అందిస్తామని రాష్ట్ర అధ్యక్షులు ఎర్రోళ్ల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్రకార్యదర్శి గర్వందుల అశోక్‌గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగు శ్రీనివాస్ గౌడ్, గట్టు మల్లగౌడ్, బాల్నే నరేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ మృతుల కుటుంబాలకు చేయూత

రఘునాథపల్లి, మే 7 ప్రభాతవార్త :



జనగామ జిల్లా ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్, రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ సంయుక్తంగా ఇటీవల మరణించిన రఘు నాథపల్లి మండలానికి ఫోటోగ్రాఫర్స్ రాసమల్ల యాకస్వామి, ఊడుగుల రవీందర్ కుటుంబాలకు భరోసా కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా మంగళవారం మండలకేంద్రంలోని ఎస్ఆర్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఫోటోగ్రాఫర్స్ మండల అధ్యక్షుడు ముప్పిడి సాంబ అధ్యక్షతన వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి వరంగల్ జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గాదె లింగమూర్తి, మాజీ ఎంపీపీ ఎర్రోళ్లకుమార్‌గౌడ్, జిల్లా ఫోటోగ్రాఫర్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు వడ్నాల లింగమూర్తి పాల్గొని జ్యోతిప్రజ్వలన చేశారు. ఈసందర్భంగా ఫోటోగ్రాఫర్లైన రాసమల్ల యాకస్వామి, ఉడుగుల రవీందర్ చిత్రపటాకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం యాకస్వామి కుటుంబానికి రూ.1.75లక్షలు, ఉడుగుల రవీందర్ కుటుంబానికి రూ.1.60లక్షలు చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ జనగామ జిల్లా గౌరవ అధ్యక్షుడు కామిని రాము, జిల్లా ఉపాధ్యక్షుడు కొన్నె సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వలబోజు శ్రీనివాస్, జిల్లా కోశాధికారి తాండ్ర ప్రవీణ్, ఆర్గనైజర్ రాసమల్ల మల్లేశ్, అసోసియేషన్ మండల ఉపాధ్యక్షులు బిట్ల శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి గండ్ర నవీన్, భరోసా కన్వీనర్ కొయ్యడ రాజు, అన్ని మండలాల అధ్యక్ష,కార్యదర్శులు పాల్గొన్నారు.

# అకాలవర్షంతో అన్నదాత ఆగమాగం

తరిగొప్పుల, మే 7 ప్రభాతవార్త :



అకాల వర్షంతో చేతికి వచ్చిన పంటలు తడిసి ముద్ద వ్వడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. సాయంత్రం కురిసిన అకాల వర్షానికి వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దయినయంది. ధాన్యం తడవడంతో రైతుల ఇబ్బంది వర్ణనాతీతం. మరోవైపు ఈదురుగాలులతో మామిడి వంటి పంటలు దెబ్బతిన్నాయి. మండలకేంద్రంలోని రైతు తాటి శ్రీనివాస్ మామిడి తోట సరుకు ఇంకో పదిరోజుల్లో సంతకు తరలిస్తామనే తరుణంలో ఈదురుగాలులకు తోట మొత్తం నేలరాలిందని రైతు ఆవేదన వ్యక్తంచేశాడు. తడిసిన ధాన్యాన్ని అంచనావేసి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పదిలో వందశాతం ఫలితాలు సాధించిన విద్యార్థులకు ఘనసన్మానం

పాలకుర్తి, మే 7 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలం కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి వందశాతం ఫలితాలు సాధించిన మండలంలోని ఉత్తమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. పాలకుర్తి మండలంలోని ఉన్నత పాఠశాలలు పాలకురినత, బమ్మెర, ముత్తారం, దర్దెపల్లి, మల్లంపల్లి, గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల గూడూరు పాఠశాలలో 2023-24 విద్యాసంవత్సరంలో పదవ తరగతి ఫలితాలలో నూటికి నూరుశాతం ఫలితాలు సాధించినందుకు కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, డీఈవో కె.రాము ఆధ్వర్యంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులను ఘనంగా సన్మానించి ప్రశంసాపత్రాలు అందచేశారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి పోతుగంటి నర్సయ్య, ప్రధానోపాధ్యాయులు పాయం శోభారాణి, ముచింతల రామ్మోహన్‌రావు, కొండ సురేందర్, కుల్లా ప్రవీణ్‌కుమార్, సంధ్యారాణి, మనోహర తదితరులను కలెక్టరన ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది నరేష్, తాడూరు రమేష్, దండిగ అరుణ, ఇందిర, కిషన్, విజయేందర్, సునీత తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# నారాయణగిరి పల్లె బిఆర్ఎస్ అధ్యక్షుడిగా రాజబాబు

వెంకటాపూర్, మే 7, ప్రభాతవార్త :



వెంకటాపూర్ మండలంలోని నారాయణగిరిపల్లె గ్రామంలో బిఆర్ఎస్ గ్రామ కమిటీ ఎన్నిక మంగళవారం జరిగింది. ఈ ఎన్నిక కార్యక్రమానికి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్డీ. అల్లిమియా, ఆశాడపు దేవేందర్ ప్రజాపతి, నరిగె రాజ్ కుమార్‌లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ కమిటీ అధ్యక్షునిగా కోరె రాజబాబు, ఉపాధ్యక్షుడిగా ముప్పిడోజు బ్రహ్మచారి, గౌరవ అధ్యక్షుడు రౌతు విజేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎమ్డీ. నసీరుల్ల, కార్యదర్శి చింతం సాంబయ్య, కోశాధికారి అచ్చునూరి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా ముప్పిడోజు దేవేందర్, పెంతల రాజు, పెగ్గాపురం రఘుపతి, అన్నారం సాంబయ్య, కొయ్యల తిరుపతి, బుడిగొండ రాజయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# బిఆర్ఎస్ ఎమ్మెల్సీ నామినేషన్‌కు

## తరలిన ములుగు బిఆర్ఎస్ నాయకులు

ములుగు, మే 7, ప్రభాతవార్త :



బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగు రాకేశ్ రెడ్డి నల్గొండలో మంగళవారం నామినేషన్ వేస్తున్న సందర్భంగా బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న నాయక్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా భూక్య జంపన్న నాయక్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో ఉన్న ఏనుగు రాకేష్ రెడ్డి గతంలో ఇంజనీరింగ్ చదివి బిట్స్ ఫిలానీ కాలేజీలో గోల్డ్ మెడల్ సాధించాడాని తెలిపారు. అదే విధంగా ఎంతో మంది నిరుపేద విద్యార్థుల చదువులకు ఆర్థిక సహాయం అందించి వారి అభివృద్ధికి పాటుపడిన గొప్ప వ్యక్తి రాకేష్ రెడ్డి అని ఆయన అన్నారు. ఉన్నత చదువులు పూర్తి చేసుకొని దేశ విదేశాల్లో ఉద్యోగాలను చేసి వాటిని వదిలేసి ప్రజా సేవ కోసం 2013 లో రాజకీయ రంగ ప్రవేశం చేశాడని పేర్కొన్నారు. గతంలో ఎన్నో పోరాటాలు చేసిన రాకేశ్ రెడ్డిని బిఆర్ఎస్ పార్టీ తరపున కేసిఆర్ పట్టభద్రులుగా ఖమ్మం, వరంగల్, నల్గొండ ఎమ్మెల్సీ స్థానంకు టికెట్ ఇచ్చి బరిలో నిలిపాడని ఆయన తెలిపారు. పట్టభద్రులు విధిగా రాకేష్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని జంపన్న నాయక్ పిలుపునిచ్చారు.

# బీజేపి పార్టీ ప్రచారం రథం ఫ్లెక్సీ చింపిన వ్యక్తిపై కేసు నమోదు

నడికూడ,ప్రభాతవార్త:

లోక్‌సభ ఎన్నికల నేపద్యంలో బీజేపి పార్టీకి చెందిన వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ ప్రచార రథం నడికూడ మండల వరికోల్ గ్రామంలో ప్రచారం చేస్తున్న సమయంలో అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన కణాల మదుకర్ బీజేపి పార్టీ ప్రచార రథానికున్న ఫెక్సీలను చింపగా,బీజేపి పార్టీ నడికూడ మండల అద్యక్షుడు గోగుల రాజిరెడ్డి పరకాల పోలీస్టేషన్‌లో పిర్యాదు చేయగా ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ప్రచార రథం యొక్క ఫ్లెక్సీలను చింపిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అద్దె లేదు, ఎలాంటి టాక్స్‌లు చెల్లించేది లేదు!

**-వేలాది రూపాయల వ్యాపారం**

**-కిరాయి షాపుల ముందు తోపుడు బండ్లాట**

పరకాల-(ప్రభాతవార్త)


పరకాల పట్టణంలో తోపుడు బండ్ల వారి ఆగడాలు మితిమీరిపోతున్నాయి.ప్రధాన రోడ్ల ప్రక్క పట్టా భూముల్లా తోపుడు బండ్ల పేరా చిన్నపాటి ఇంటి మాదిరిగా ఏర్పాటు చేసుకుని వేలాది రూపాయల వ్యాపారం నిర్వహించుకుంటున్నారు.వారు ఎవరికీ అద్దె చెల్లించే అక్కర లేదు.కరెంట్ బిల్లు కట్టాల్సిన పని లేదు.ఎలాంటి టాక్స్‌లు చెల్లించ అక్కర లేదు.తమ తోపుడు బండ్ల ప్రాంతంలోనే కొందరు కూలర్లు పెట్టుకుని ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారు.ఈ తతంగమంతా పోలీసులు, మున్సిపాలిటీ, ఆర్ అండ్ బి అధికారుల కండ్ల ముందు కొనసాగుతున్నా పట్టింపు లేకుండా ఉన్నారు.ఆ తోపుడు బండ్ల వల్ల ఏడాదికి లక్షలాది రూపాయలు అడ్వాన్స్ ఇచ్చి,నెలనెలా అద్దె చెల్లించుకుంటూ షాపులు నిర్వహిస్తున్న వారు నానా అవస్థలు పడుతున్నారు.వారి వద్దకు వచ్చే కష్టమర్లు తమ వాహనాలను ఆయా షాపుల ముందు నిలిపే అవకాశం ఉండదు.అక్కడ ఉన్న తోపుడు బండి ముందు నిలిపితే ఇక్కడ నుంచి తీయ్



అంటూ కయ్ మంటారు.దీంతో లక్షలాది రూపాయలు చెల్లించి,అద్దెకు ఉంటున్న వ్యాపారులు నష్టాలకు గురి అవుతూ అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో తోపుడు బండ్ల వారిని పశువుల సంత ప్రాంతంలో నిర్వహించుకోవాలని ఆదేశించగా కొన్నాళ్లు అక్కడ షాపులు పెట్టుకొని మళ్లీ రోడ్డెక్కాయి.అయినా ప్రధానంగా దృష్టి సారించాల్సిన మున్సిపాలిటీ నోరు మూసుకుంది.ట్రాఫిక్ జాం విషయల్లోనూ,రోడ్ల నిర్వ హిస్తున్న తోపుడు బండ్ల తీరుతో జరుగుతున్న ప్రమాదాల పట్ల దృష్టి సారించక పోవడం గమనార్హం.పట్టణాల్లో రోడ్డు ప్రక్క పాత్‌వేలు నిర్మించాల్సిన ఆర్ అండ్ బి దాని పట్ల చూపకపోవడంతో తోపుడు బండ్ల వాళ్ల ఆడిందే ఆటగా కొనసాగుతోందనే ఆరోపణలు ఉన్నాయి.

# దంచికొడుతున్న వానలు

మహబూబాబాద్ నెట్‌వర్క్ సెంటర్,మే7,(ప్రభాతవార్త)



జిల్లాకేంద్రంలో మంగళవారం సాయంత్రం వాన దంచికొట్టింది. మధ్యాహ్నం నుండే విపరీతంగా గాలిదుమారం రాగా సాయంత్రానికి వాన అందుకుంది. గత కొంతకాలంగా కొడుతున్న ఎండలతో ఉక్కిరిబిక్కిరి అయిన ప్రజలకు కాస్తా ఉపశమనం లభించినట్లైంది. అయితే పల్లెల్లో మాత్రం రైతులు వేసిన పంటలు చేతికందే సమయంలో వచ్చే ఈ అకాల వర్షాలకు వారు రోడ్డున పడే పరిస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. గత ఐదు,ఆరు నెలలుగా ఎంతో కష్టపడి పండించిన పంట చివరకు మార్కెట్‌కు తరలించే సమయంలో అకాల వర్షాలతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారు.

# విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

**-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

రేగొండ, మే 7, (ప్రభాతవార్త)

విద్యార్థులు బాగా చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వాణి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయ రైతు పరస్పర సహాయ సహకార సంఘం ఉపాధ్యక్షుడు గన్‌రెడ్డి రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పదవ తరగతిలో మండలంలో టాపర్లుగా నిలిచిన పి. శివ కార్తీక్ 10/10, పి. లక్ష్మి ప్రియ 9.8 జిపిఎ సాధించగా వీరికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నగదు అందజేసి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో 10 జిపిఎ సాధించిన విద్యార్థికి నగదు 5000, రెండో స్థానంలో ఉన్న విద్యార్థికి 3116 అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఇలాగే చదివి మంచి ఉద్యోగం సంపాదించాలని తల్లిదండ్రులకు, గురువులకు పేరు సంపాదించి పెట్టాలని అన్నారు.



ఓడిపోయిన కూడా భయపడకుండా మళ్లీ ప్రయత్నించి ఉన్నత స్థానంలో ఉండాలని సూచించారు. నేను రెండుసార్లు ఎమ్మెల్యేగా పోటీచేసి ఓడిపోయిన మూడోసారి మళ్లీ పోటీ చేసి అధిక మెజార్టీతో గెలిచానని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటి గౌరవ అధ్యక్షులు లక్ష్మీపతి, కుందూరు రవీందర్ రెడ్డి, కమిటి సభ్యులు శంకర్, విజేందర్ రెడ్డి, ఆది రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ గాజర్ల తిరుపతి గౌడ్, ప్రధానోపాధ్యాయులు రజిని కుమార్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ ఎనిమిది రోజులు బంద్

మహబూబాబాద్ నెట్‌వర్క్ సెంటర్,మే7,(ప్రభాతవార్త)

వ్యవసాయ మార్కెట్‌కు ఎనిమిది రోజుల బంద్ ప్రకటించినట్లు మంగళవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వారం రోజులు వర్షం వచ్చే సూచన ఉండడం, ఎండ తీవ్రత, మహేలీ సమస్య ఉన్నందున ఈ నెల 7నుండి 14వ తేదీ వరకు 8రోజులు మార్కెట్‌ను బంద్ చేస్తున్నట్లు తెలిపారు. తిరిగి ఈ నెల 15వ తేదీన బుధవారం క్రయ విక్రయాలు జరుగుతాయన్నారు. ఇట్టి విషయాన్ని రైతులు గమనించి తమ సరుకును తీసుకొచ్చి ఇబ్బందులు పడరాదని సూచించారు.

# భూనిర్వాసితులకు ఉద్యోగాలు కల్పించాలి

భూపాలపల్లి, మే07, (ప్రభాతవార్త)




సింగరేణిలో భూములు కోల్పోయిన గడ్డిగానిపల్లి, సెగ్గంపల్లి రైతులకు నష్టపరిహారంతో పాటు వారి కుటుంబాలకు ఉద్యోగ అవకాశం కల్పించటంలో యాజమాన్యం విఫలమైందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అన్నారు. పట్టణంలోని కామ్రేడ్ కొమురయ్య భవన్‌లో మంగళ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. సింగరేణిలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వకుండా స్థానికేతరులకు 90శాతం మందికి అవకాశం కల్పించారని అన్నారు. స్థానికులకు కనీసం 10శాతం మందికి సైతం ఉద్యోగాలు ఇవ్వలేదని ఆరోపించారు. ఈ విషయమై సింగరేణి సీఎండీని కలిసి భూనిర్వాసితులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరటం జరిగిందని అన్నారు. సింగరేణిలో ఎంతమంది భూములు కోల్పోయారో, ఎంత మంది ఉద్యోగాలు చేస్తున్నారో వివరాలు పంపించాలని ఆదేశించటంతో పాటు అసలైన నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆదేశించటం జరిగిందని అన్నారు. ఈ విషయంలో నిర్వాసితులు ఏఐటియుసి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు గురిజేపల్లి సుధాకర్‌రెడ్డి, సప్ప కృష్ణమూర్తి, ఇసుక చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ పోలీస్

**-అంకితభావంతో విధులు నిర్వహణ**

**-రోడ్డుకు అడ్డంగా పడ్డ చెట్లను తొలగించిన**

**-మహబూబాబాద్ రూరల్ ఎస్సై దీపిక**

మహబూబాబాద్,మే7,(ప్రభాతవార్త)

మండల రూరల్ ఎస్సై దీపిక తన సిబ్బందితో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని జంగిలిగొండ గ్రామానికి పెట్రోలింగ్ నిర్వహించి వస్తున్న క్రమంలో క్రాస్‌రోడ్డు సమీపంలో భారీ గాలిదుమారం, వర్షానికి భారా వృక్షం రోడ్డుకు అడ్డుగా పడిపోయింది. దీన్ని గమనించిన ఎస్సై తనకెంటి సంబంధం అనుకోకుండా వెంటనే తన వాహనాన్ని ఆపి రోడ్డుపై పడ్డ చెట్టును సిబ్బందితో కలసి తొలగించారు. ఇది గమనించిన



ప్రయాణికులు శహభాష్ పోలీస్ అంటూ అంకితభావంతో విధులు నిర్వహించిన రూరల్ ఎస్సైపై ప్రశంసలు కురిపించారు. వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వర్షాన్ని సైతం లెక్కచేయకుండా దాదాపు గంటపాటు శ్రమించి సైనికుల్లా చెట్లను తొలగించడంతో ఎస్సైతో పాటు సిబ్బందిని పలువురు జిల్లా ప్రజలు అభినందిస్తున్నారు.

# స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**-ఎన్నికల విధులు సక్రమంగా నిర్వర్తించాలి**

చెన్నారావుపేట, మే 7, (ప్రభాతవార్త)

ప్రతి ఒక్క ఓటరు ప్రజాస్వామ్యం మనకు అందించిన ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవాలని ఆశాజ్యోతి మండల సమైక్య అధ్యక్షురాలు కద్దూరి హైమ, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్‌లు అన్నారు. మంగళవారం గ్రామీణ పేదిరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఆశాజ్యోతి మండల సమైక్య కార్యాలయంలో గ్రామ సంఘ అధ్యక్షులకు క్షేత్రస్థాయి సిబ్బందికి వారు ఓటు హక్కుపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో వికలాంగ, వయోవృద్ధుల మండల సూపర్వైజర్‌గా విధులు నిర్వహిసునతన్నామని, ఇందులో భాగంగా గతంలో మాదిరిగా క్షేత్రస్థాయి సిబ్బందిగా వీవోఏలు నిబద్ధతతో పూర్తిస్థాయిలో పనిచేసి 100 శాతం వయోవృద్ధుల వికలాంగుల ఓటింగ్ సరళిని పెంచే విధంగా కృషి చేయాలన్నారు. వయోవృద్ధులు, వికలాంగులు ఎవరిపై ఆధారపడకుండా ఓటు వేసే విధంగా ఎన్నికల కమిషన్ ఆదేశానుసారం ఏర్పాటు చేస్తున్న రవాణా సౌకర్యము, వీల్ చైర్ సౌకర్యాన్ని అందిస్తూ,



వీవోఏలు విధులు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, సుజాత, స్వరూప, వివిధ గ్రామాల ప్రతినిధులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు కట్టయ్య, మంజుల, శ్రీలత, క్షేత్ర స్థాయిసిబ్బంది అస్నా, సుధా, మంజుల, ఐలయ్య, శ్యామ్, కుమారస్వామి, సమైఖ్య సిబ్బంది రజిత ఉమా తదితరులు పాల్గొన్నారు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తంగేళ్లపల్లి రమేష్

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండలంలోని వీర నారాయణపూర్ గ్రామంలో మంగళవారం నద్దునూరి ఐలయ్య భార్య అయిన నద్దునూరి సరోజన మరణించడంతో విషయం తెలుసుకున్న పొన్నం యువసేన అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగేళ్ళపల్లి రమేష్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ.. మండలంలో ప్రతి నిరుపేదలకు అండగా పొన్నం యువసేన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు చిలుముల వినోద్, మండ రాజ్‌కుమార్, వంగ రవి, నార్ల గిరి, నర్సింగం, చదిరం సారంగం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

## -ఎన్నికల జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

పార్లమెంట్ ఎన్నికల నేపథనయంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో మీడియా సెంటర్‌తో పాటు ఫిర్యాదుల స్వీకరణకు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 1950 సోషల్ మీడియా మానిటరింగ్ సెల్, సివిజిల్, ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి, మీడియా సర్వేలన్స్ టీం మానిటరింగ్ సెల్‌లను వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ జనరల్ అబ్జర్వర్ బండారి స్వాగత్ రణ్వీర్‌చంద్ మంగళవారం పరిశీలించారు. ఎన్నికలకు సంబంధించి ఇప్పటి వరకు ఎన్ని ఫిర్యాదులు వచ్చాయి. వాటికి తీసుకున్న చర్యలు, సోషల్ మీడియా మానిటరింగ్ సెల్, సివిజిల్‌కు ఎలాంటి ఫిర్యాదులు అందాయి, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, వీఎస్టీ మానిటరింగ్ ఎలా జరుగుతుందనే వివరాలను సంబంధిత అధికారులు ఎన్నికల జనరల్ అబ్జర్వర్‌కు వివరించారు. ఆయా విభాగాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. అదే విధంగా మీడియా సెంటర్లో చేసిన ఏర్పాట్లను ఎన్నికల సాదారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్, జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ పరిశీలించారు. ఎంసిఎంసికి



సంబంధించిన రికార్డులను వారు పరిశీలించారు. మీడియా సెంటరనతో పాటు, కంట్రోల్ రూమ్‌లో ఏర్పాటు చేసిన వివిధ విభాగాల పనితీరు బాగుండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డీఆర్వోవైవి గణేష్, సమాచార పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ జి.వి.భానుప్రసాద్ అధికారులు మధురిమ, కంట్రోల్‌రూమ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఢిల్లీ ఎర్రకోటపై మూడు రంగుల జెండా

మొదటి పేజి తరువాయి :

రెచ్చగొట్టే ఆర్ఎస్ఎస్ చేతుల్లో మోది, హమీద్‌షాలు కీలుబొమ్మలు అయ్యారని సీఎం రేవంత్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. దేశంలో ఉన్న సహజ వనరులను విధ్వంసం చేయడమే కాకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజలను ప్రధాని మోడి మోసం చేశారని, భారత దేశాన్ని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సి న ఒక ఉన్నత స్థానంలో ఉన్న ప్రధాని మోడి హమీద్‌షాలు రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పడం ఎంత వరకు సమంజసమో ప్రజలు ఆలోచించాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. రాజ్యాంగాన్ని సైతం అపహాస్యం చేస్తూ మూడోసారి మోది ప్రధాని మోడి అయితే భారతరాజ్యాంగాన్ని రద్దు చేస్తారని పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిజెపి ప్రధాని నరేంద్రమోడి కేవలం గుజరాత్ రాష్ట్ర అభివృద్ధికే కృషి చేశారని దేశానికా మోడి ప్రధాని తన సొంత రాష్ట్రానికా అని సీఎం



రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల మనోభావాలు, ఆత్మగౌరవాలు దెబ్బతీసే విధంగా కమలం, కారు పార్టీలు చీకటి ఒప్పందాన్ని చేసుకొని కాంగ్రెస్‌ను దెబ్బకొట్టాలని చూస్తున్నారని కాని చైతన్యవంతమైన ప్రజలు మే 13న వారి కుట్రలను తిప్పికొడుతారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. నేడు ఓరుగల్లుకు వస్తున్న ప్రధాని ఓరుగల్లు ప్రజలకు సమాదానం చెప్పిన తర్వాతే అడుగు పెట్టాలని, కాజిపేటకు రైల్వే కోచ్ ప్యాక్టరీ ఇస్తామని చెప్పి తన సొంత రాష్ట్రానికి తరళించారని పది సంవత్సరాలలో మామునూరు ఏయిర్‌పోర్టు పునరుద్దరణను విస్మరించారని బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీని నిర్మిస్తామని మాట తప్పారని జిల్లాకో నవోదయ పాఠశాలను ఇస్తామని



చెప్పిన కేంద్ర ప్రభుత్వం మాట తప్పిందని విద్యా, వైద్యాన్ని విస్మరించారని మోది ప్రభుత్వంపై రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. ఓరుగల్లులో భూములు కాజేసిన అనకొండ గత పది సంవత్సరాలలో వర్దన్నపేటలో శాసన సభ్యునిగా కొనసాగిన ప్రస్తుత బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్‌తో గులాభి పార్టీ కొమ్మక్కై దిష్టిబొమ్మలాగా డాక్టర్ సుధీర్‌కుమార్‌కు బిఆర్ఎస్ టిక్కెట్ ప్రకటించి బలిపశువును చేశారని వరంగల్ పార్లమెంట్‌లో బిఆర్ఎస్ వాళ్ల కమలం గురునతకు ఓట్లు వేయాలని కుట్ర పన్నుతున్నారని ఆ కుట్రలను బిఆర్ఎస్ కార్యకర్తలు సైతం తిప్పి కొట్టాలని ఇక్కడ మాజీ మంత్రి ఎర్రబెల్లి, కేటిఆర్, కేసిఆర్‌లు ఆరూరి రమేష్‌ను గెలిపించాలని చూస్తున్నారని కాని ఓరుగల్లు చైతన్యవంతమైన ఓరుగల్లు ప్రజలు లక్ష మెజార్టీ గైపా కడియం



కావ్యకు ఇబ్బబోతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఉద్యమాలకు ఊపిరి పోసిన పోరాటాల గడ్డ అయిన ఓరుగల్లు పక్కనే గల వంగర గ్రామంలో జన్మించిన స్వర్గీయ ప్రధాని పీ.వీ నర్సింహరావు అనేక సంస్కరణలు తీసుకొచ్చారని కాళోజి నారాయణరావు, ప్రొఫెసర్ జయశంకర్ ఈ ప్రాంతం వారేనని వారిని స్పూర్తిగా తీసుకొని ఓరగల్లు పార్లమెంట్ ప్రజలు కమలం, కారు పార్టీలకు తగిన గుణపాఠం చెప్పి మాజీ మంత్రి కేటిఆర్ అన్నట్లుగా షెడ్డులో రిపేర్‌లో ఉన్న కారును తూకానికి పంపించడానికి తెలంగాణ ప్రజలు సిద్దంగా ఉన్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మే 13న జరుగు లోక్‌సభ ఎన్నికల్లో కడియం కావ్యను గెలిపించడానికి ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని డిసెంబర్‌లో జరిగిన సెమీ ఫైనల్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు గెలిపించారని ఆదమరిచి ఉండవద్దని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి వర్దన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజుకు సీఎం రేవంత్‌రెడ్డి చురకలు అంటించారు. ఈ నాలుగు రోజులు కాంగ్రెస్ కార్యకర్తలు



అప్రమత్తంగా ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కవ్య, వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్‌నాగరాజు, వరంగల్ పార్లమెంట్ జిల్లా ఇంచార్జి ఎర్రబెల్లి స్వర్ణ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేతలు, జిల్లా నేతలు పాల్గొన్నారు. -వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్న కార్నర్ మీటింగ్ సభకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరుకావడంతో ఓరుగల్లు నగర కాంగ్రెస్‌లో నయాజోష్ నెలకొంది.






## ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రం పర్యవేక్షించిన అదనపు కలెక్టర్


జనగామ టౌన్, మే 7 ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని మంగళవారం జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ సందర్శించి పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈసందర్భంగా ఈనెల 8వ తేదీ(బుధవారం) వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వాఆర ఓటుహక్కు వినియోగానికి అవకాశం ఉందని తెలిపారు. 8వ తేదీ ఒక్కరోజే సమయం ఉన్నందున పోస్టల్ బ్యాలెట్ పొందిన ప్రతీ ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రతీరోజు జరిగిన పోలింగ్ ప్రక్రియను ఎన్నికల పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని సిబ్బందికి సూచించారు. కేంద్రంలో తాగునీరు, విద్యుత్ తదితర మౌళిక సదుపాయాల గురించి ఆరా తీశారు. అదేవిధంగా హెల్ప్‌డెస్క్ పనితీరును పర్యవేక్షించి రిజిష్టర్‌లను తనిఖీచేసి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతీ ఒక్కరూ ఓటుహక్కును సద్వినియోగించుకోవాలనే ఉద్దేశంతో భారత ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. ఈ పరిశీలనలో ఆయన వెంట ఏఆర్వో, ఆర్డీవో డి.కొమురయ్య, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేయూ బీటెక్ పరీక్షలు ప్రారంభం

ఎడ్యుకేషన్ కేయూ, మే 7 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్శిటీ పరిధిలోని బీటెక్ నాల్గవ సంవత్సరం చివరి సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా మంగళవారం రోజున ప్రారంభమయ్యాయని పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహచారి తెలిపారు. అనంతరం కేయూ ఉమెన్ ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షల తీరుతెన్నులను కంట్రోలర్ ఆచార్య నరసింహచారి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిని డాక్టర్ సిహెచ్.రాధిక వైస్‌ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మహేందర్ పరిశీలించారు.

## గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

పరకాల, మే 7, ప్రభాతవార్త



పరకాల పట్టణంలోని శాఖా గ్రంథాలయానికి మంగళవారం పోటీ పరీక్షలకు ఉపకరించే 25 పుస్తకాలను చిలుకమారి సోమరాజు అందజేసినట్లు గ్రంథాలయ ఇంచార్జ్ రాజేం ద్రప్రసాద్ తెలిపారు. గ్రంథాలయంలో దినపత్రికలతో పాటు విజ్ఞాన వినోదాన్ని అందించే పలు పత్రికలు,పుస్తకాలు ఉన్నాయని వాటిని పాఠకులకు ఉపయోగించుకోవాలని తెలిపారు. గ్రంథాలయంలో అనేక రకాలైన పోటీ పరీక్షలకు సరిపడా పుస్తకలు ఉన్నాయన్నారు. మండలంలోని వివిధ గ్రామాల యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోటీ పరీక్షలలో విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# తవ్వేయ్..అమ్మేయ్..

**-ఊరుగొండ చెరువులో జోరుగా తవ్వకాలు**

**-టిప్పర్ మట్టి రూ.10వేలకు విక్రయం**

**-కన్నెత్తిచూడని ఇరిగేషన్,మైనింగ్ అధికారులు**

*పరకాల-ప్రభాతవార్త*



చెట్టు పేరు చెప్పుకొని కాయలు అమ్ముకున్న చందంగా ఉంది నల్లమట్టి దళారుల తీరు.వ్యవసాయ రంగం పేరు చెప్పి రైతుల పంట చేకు అవసరమయ్యే నల్లమట్టిని చెరువుల నుండి తీసూనత అక్రమంగా అమ్ముకుంటున్నారు.ఇదంతా సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.దీంతో తమకు అడ్డు అదుపు లేదంటూ ప్రతినత్యం పదుల సంఖ్యలో చెరువు మట్టిని భారీ టిప్పర్లతో తరలిస్తున్నారు.పరకాల నియోజకవర్గంలోని దామెర మండలంలోని పసరగొండ, ఊరుగొండ గ్రామంలోని చెరువుల నుండి నల్లమట్టిని తీస్తూ ఒక్కో టిప్పర్‌కు 10 నుండి 12వేల వరకు వసూలు చేస్తూ అక్రమ వ్యాపారం కొనసాగిస్తున్నారు.

రెవెన్యూ అధికారుల అండదండలతో వాల్టా చట్టానికి తూట్లు పొడుసూనత మట్టిమాఫియా రెచ్చిపోయి తమ అక్రమ మట్టి దందాను యథేచ్చగా నిర్వహిస్తున్నారు.పసరగొండ, ఊరుగొండ గ్రామాల్లో మట్టి మాఫియా చెరువులు, కుంటల్లో నుండి లక్షలాది రూపాయలు విలువజేసి విలువైన మట్టిని అక్రమంగా తరలిస్తూ ప్రభుత్వ నోట్లో మట్టికొడుతున్నారు.అక్రమ మట్టి దందాను అడ్డుకోవాల్సిన రెవెన్యూ అధికారులు మట్టి మాఫియాతో కుమ్మకై అక్రమార్కులతో చేతులు కలుపుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.గత రెండు రోజులుగా పగటి వేళల్లో టిప్పర్‌ల ద్వారా పెద్ద ఎత్తున అక్రమంగా మట్టిని తరలిస్తున్నారు.పలువురు గ్రామస్తులు సంబందిత రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని మట్టి మాఫియాతో కుమ్మక్కు కావడంతోనే అధికారులు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.సంబంధిత అధికారులు మట్టి వ్యాపారులకు పుష్కలంగా



అండదండలు అందిస్తూ సంపూర్ణంగా సహకరిస్తున్నారని బాహాటంగా పేర్కొంటున్నారు.ఇతరులు ఎవరైనా మట్టి తరలిస్తున్నారనే సమాచారాన్ని అధికారులకు అందజేస్తే దానిని ఆసరగా చేసుకుని మట్టి వ్యాపారులతో బేరసారాలకు దిగి వారితో సెటిల్‌మెంట్‌లు కూడా చేసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.చెరువులను పరిరక్షించాల్సింది పోయి,అందులో నుండి అక్రమంగా మట్టి తవ్వకాలను అడ్డుకోవాల్సిన సోయి లేకపోగా వారికి వంతపాడటం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.లక్షలాది రూపాయలు చేతులు మారుతున్నాయని అధికారులకు మాముళ్లు సైతం అందుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.చెరువులను పరిరక్షించాల్సిన అధికారులే డబ్బులకు దాసోహం అంటే ఎలా అని ప్రశ్నిస్తున్నారు.ఇష్టారాజ్యంగా చేపడుతున్న మట్టి తవ్వకాలతో ఇబ్బందులు ఏర్పడుతున్నప్పటికీ రెవెన్యూ అధికారులు కనీస చర్యలు తీసుకోకపోవడంలోని ఆంతర్యమేమిటని ఆయా గ్రామాలకు చెందిన గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.అధికారుల అవినీతి పరాకాష్టకు చేరడంతోనే మట్టి మాఫియా రెచ్చిపోయి తమ అక్రమ మట్టి దందాను అడ్డూఅదుపు లేకుండా దర్జాగా నిర్వహించుకుంటున్నారని అంటున్నారు.లంచాలు తినమరిగిన అధికారులు ఇప్పటికైనా ఆత్మపరిశీలన చేసుకుని ఇష్టారాజ్యంగా కొనసాగుతున్న మట్టి తవ్వకాలను అడ్డకోని అక్రమార్కులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

**వెంచర్లకు తరలింపు..**

మట్టి వ్యాపారులు రియల్ ఎస్టేట్ వెంచర్ నిర్వాకులతో ఒప్పందం కలుసుకొని భారీగా మట్టిని సరఫరా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.ఎలాంటి అనుమతుల్లేకుండా మట్టిని తోడేస్తున్న ఘటనలు ఇప్పుడు నియోజకవర్గంలో కొకొల్లలున్నాయి.ముఖ్యంగా హనుమకొండ-పరకాల జాతీయ రహదారికి ఇరువైపులా ఇటీవల వెలసిన వెంచర్లలో ఈ మట్టితో రోడ్లు వేయడం,చదును చేయడం చేస్తున్నారు.దామెర మండలం ఊరుగొండచ ఒగ్లాపూర్ ప్రాంతాల్లో ఫామ్ ల్యాండ్,రియల్ ఎస్టేట్ వెంచర్లకు ఈ మట్టిని తరలిస్తూ లక్షలు

# మార్క్సిజమే ప్రత్యామ్నాయం

**సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు**

*భూపాలపల్లి, మే07, ప్రభాతవార్త*



ప్రపంచ గతిని మార్చిన సిద్ధాంతకర్త కారల్‌మార్క్స్ మానవ మనుగడకు పరిష్కారం అని సీపీఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. పట్టణంలోని శ్రామిక భవనంలో మంగళవారం కారల్‌మార్క్స్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమంలో బందు సాయిలు మాట్లాడారు. పెట్టుబడిదారునికి అత్యధిక లాభాలకు కారణమైన శ్రామికులచే ఉత్పత్తి చేయబిన అదనపు విలువను ప్రప్రదమంగా మార్క్స్ పేర్కొన్నాడని, సరుకులు, ఉత్పత్తి, చెలామణి, వినియోగం సందర్భంగా అదనపు విలువ ఎర్పడటం, శ్రమదోపిడిని విశ్లేషించి నిరూపించటం జరిగిందన్నారు. ఈ దోపిడిని రద్దు చేయటం ద్వారానే శ్రామికవర్గం విముక్తి సాధిస్తుందని అన్నారు. కారల్‌మార్క్స్ పుట్టి మే 5కు రెండు దశాబ్ధాలు పూర్తయ్యాయని, ప్రపంచం మీద అత్యధికంగా ప్రభావం చూపిన వ్యక్తి ఆయన అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుదారి రమేష్, కడప శేఖర్, విజయలక్ష్మి, మేకల మహేందర్, కొండపాక రజని, దుర్గం రోజా, వసంత, ఎండి సుభాస్, అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థికి సన్మానం

*భూపాలపల్లి, మే07, ప్రభాతవార్త*



ఇంటర్ పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి గుండేటి విష్ణువర్ధన్‌కు భూపాలపల్లి పట్టణంలోని ఆదర్శ పద్మశాలి పరపతి సంఘం నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. ఇంటర్‌లో పట్టణంకు చెందిన గుండేటి రమేష్ కుమారుడు విష్ణువర్ధన్‌కు ఎంపిసి విభాగంలో 922 మార్కులు సాధించగా సంఘం అద్యక్షులు కొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దుబాసి రాజయ్య, గౌరవ అద్యక్షులు గోరంటల విక్రంసేన, కోశాధికారి కూచన కిషన్‌ప్రసాద్, కార్యవర్గ సభ్యులు సంఘం రవీందర్, బూర్ల రమేష్ తదితరులు శాలువా కప్పి సన్మానం చేశారు.

# దటీజ్ తుమ్మల

**సమస్యల పరిష్కారానికి తక్షణమే చొరవ**

**టీఎస్ఆర్‌టిసి ఎండితో బస్సు సమస్యపై ఫోన్‌లో మాట్లాడిన మంత్రి**

*వాజేడు, మే 07, ప్రభాతవార్త:*

పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా వాజేడు మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్థానిక సమస్యలపై చొరవ చూపారు. మండల కేంద్రానికి ఆర్టీసీ బస్సు రావడంలేదని, ఓ కార్యకర్త సమస్యలు తెలియజేయగా, వెంటనే స్పాందించిన మంత్రి తుమ్మల తెలంగాణ రాష్ట్ర, రోడ్డురవాణాశాఖ మేనేజింగ్ డైరెక్టర్ వి.ఎస్ సజ్జనార్‌కు ఫోన్ చేసి వాజేడు మండలంలో ఆర్టీసీ బస్సు సమస్యను ఆయన తెలియజేశారు.వెంటనే పరిష్కారానికి చొరవ చూపాలని ఆర్టీసీ ఎండిని కోరారు. అనంతరం కార్యకర్తల సమావేశంలో మాట్లాడిన మంత్రి, తెలంగాణ రాష్ట్ర ఖజానాలో డబ్బులు లేక పోయినా రైతులకు రైతు బరోసా కింద రూ. 7 వేల కోట్లు ఖాతాలలో జమ చేసినట్లు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతు సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తున్నామని, గత పాలకులు ఖజానాను ఖాళీ చేసినా, ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని ఆయన అన్నారు. రాహుల్‌గాంధీని ప్రధానిని చేయడం కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సమస్యలను దృష్టిలో ఉంచుకొని వాజేడు మండలం అంటే తనకు ప్రత్యేక అభిమానమని, మండల అభివృద్ధికి అన్ని విధాల సహకరిస్తానని అన్నారు. మిర్చి రైతు సమస్యలపై మాట్లాడుతూ స్పైసీ బోర్డు వారితో మాట్లాడి ఇక్కడి మర్చి రైతులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని, మండలానికి కావాల్సిన అభివృద్ధి పనులు తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, మాజీ ఎమ్మెల్యే, అటవీశాఖ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య, రాష్ట్ర నాయకులు కత్తి వెంకట స్వామి, నల్లపు దుర్గా ప్రసాద్, బుడగం శ్రీనివాస్, తోటకూర రవి శంకర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు చింతిరేల రవి కుమార్, వాజేడు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లె డెనార్జన్, వెంకటాపురం మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, సీనియర్ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాదరాజు, కాకర్లపూడి విక్రాంత్, జెడ్పిటీసీలు పాయం రమణ, ఇర్ప శాంత, పిఎసిఎస్ చైర్మన్‌లు ఎగ్గడి అంజయ్య, చిడెం మోహన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.




**కాటారం,కాళేశ్వరం, మల్హార్‌రావు, మహాముత్తారం**

# గాలి వాన బీభత్సం

**-రోడ్డుపై విరిగిపడ్డ చెట్లు**

**-దెబ్బతిన్న మిర్చి రాసులు..నేలకొరిగిన వరి**

*మహాముత్తారం, మే 7, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలో మంగళవారం గాలి రాళ్ల వానతో కురిసిన వర్షం కు రోడ్డుల పై మండలంలో విరిగిపడ్డ చెట్లతో వాహన దారులు ఇబ్బందులు పడ్డారు. ఆరపోసిన మిర్చి దెబ్బతింది. వరి పంట నేలమట్టమైంది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వడ్లు తడిసి ముద్దాయినాయి. మామిడి పండ్లు రాలాయి. ఇండ్ల పై ఉన్న రేకులు గాలికి ఎగిరిపోయాయి. దింతో మండల ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఉన్నత అధికారులు సర్వే నిర్వహించి నష్ట పరిహారం అందించాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రమాదవశాత్తు నిప్పంటుకొని శ్రీగంధం తోట దగ్గం

*రేగొండ, మే 7, ప్రభాతవార్త*



ప్రమాదవశాత్తు నిప్పు పట్టుకొని శ్రీగంధం తోట దగ్ధమైన సంఘటన మండలంలోని మడతపల్లిలో మంగళవారం చోటుచేసుకుంది. బాధిత రైతు, గ్రామస్తుల కథనం మేరకు వివిరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కందకట్ల బిక్షపతి గత రెండు సంవత్సరాల క్రితం తనకున్న ఐదేకరాల వ్యవసాయ భూమిలో శ్రీ గంధం, టేకు, సర్వే మొక్కలను నాటాడు. కాగా పక్క చేను రైతు మిరప కొరకను కాలబెడుతుండగా ప్రమాదవశత్తు మిరుగులు పడి సుమారు నాలుగు ఎకరాలలో శ్రీగంధం, టేకు, సర్వే చెట్లు ధ్వంసమైనట్లు రైతు తెలిపాడు. పరకాల నుండి ఫైర్ ఇంజన్, గ్రామంలో 100 మంది యువకులు వచ్చి మంటలను చల్లార్చారు. తోటలో ప్రత్యేకంగా వేసిన షెడ్డు తో పాటు, డ్రిప్పు పైపులు మొత్తం దగ్ధం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశాడు. రెండు సంవత్సరాల నుండి సుమారుగా 40 లక్షల రూపాయలను ఖర్చు చేసినుట్ల రైతు బిక్షపతి తెలిపారు. ప్రభుత్వం ఆదుకొని ఆర్థిక సాయం చేయాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.



# అదనపు ఈవీఎంల రెండవ సప్లమెంటరీ రాండమైజేషన్

**రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య**
**ఎన్నికల సాధారణ పరిశీలకులు సమక్షంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలసి నిర్వహణ**

*వరంగల్ కలెక్టరేట్, మే 7, ప్రభాతవార్త:*

కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణవీర్ చంద్ ఆధ్వర్యంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా వేర్ హౌస్‌లో ఉన్న అదనపు ఈవీఎంల రెండవ సప్లమెంటరీ రాండమైజేషన్


మంగళవారం కలెక్టరేట్ విసి హాల్‌లో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి.ప్రావీణ్య



నిర్వహించారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని స్టేషన్ ఘన్పూర్ అసంబ్లీ సెగ్మెంట్‌కు 14 బ్యాలెట్ యూనిట్లు, 50 కంట్రోల్ యూనిట్లు 10 వివి ప్యాట్‌లు, పాలకుర్తి అసంబ్లీ సెగ్మెంట్‌కు 12 బ్యాలెట్ యూనిట్లు, 50 కంట్రోల్ యూనిట్లు 8 వివి ప్యాట్‌లను ఈఎంఎస్ వారు రూపొందించిన సాఫ్ట్ వేర్ నుక్ వినియోగిస్తూ ఆన్లైన్ ద్వారా కేటాయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు జి.సంధ్యారాణి, రాధిక గుప్తా, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వనారాయణ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇవి శ్రీనివాస్, అమరెందర్ రెడ్డి, ఇండ్ల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు పకడ్బందీగా జరగాలి

*మొదటి పేజీ తరువాయి :*

ఈ నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలు పకడ్బందీగా జరుగాలని జిల్లా



ఎన్నికల అధికారి, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. మంగళవారం పోలింగ్‌కు సంబందించిన సోషల్ వెల్ఫేర్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంను జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్‌తో కలసి పరిశీలించారు. అదే విధంగా పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల స్ట్రాంగ్ రూంలను, డిస్ట్రిబ్యూషన్ సెంటర్, రిసెప్షన్ సెంటర్లు, స్ట్రాంగ్ రూంల నిర్వహణ, మౌళిక సదుపాయాలను పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలు పాటిస్తూ ఎన్నికల నియమావళిని అనుసరిస్తూ అన్ని ఏర్పాట్లు పటిష్టంగా జరుగాలని ఎన్నికల నోడల్ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో వారి వెంట అధనపు కలెక్టర్లు లెనిన్‌వత్సవ్‌టోప్పో, డేవిడ్, ఆర్డివో అలివేలు, ఏఎస్పి చెన్నయ్య, డిప్యూటి సీఈవో నర్మద, డిపిఓ హరిశ్చంద్రప్రసాద్, డిహెచ్ఎస్ఓ మరియన్న, గ్రౌండ్ వాటర్ డిడి సురేష్, తహశీల్దారు భాగవాన్‌రెడ్డి, సంబందిత నోడల్ అధికారులు ఉన్నారు.

# విద్యార్థులు పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**-జిల్లా కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. మంగళవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఎస్ఎస్‌సీ-2024లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎస్‌సీ-2024 ఫలితాల్లో రాష్ట్రంలోనే జనగామ జిల్లా నాల్గవ స్థానంలో నిలవడం ఎంతో గర్వకారణమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. జిల్లాలోని 32ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థిని విద్యార్థులు 10/10 జీపీఏ సాధించారని, 78పాఠశాలల్లో వందశాతం ఉత్తమ ఫలితాలు సాధించి జిల్లాను అగ్రభాగాన నిలబెట్టారని వివరించారు. పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు, మండలాల నోడల్ అధికారులు విద్యార్థినీ విద్యార్థులను ఎంతగానో ప్రోత్సహించి వారు ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా కృషిచేసి కీలకపాత్ర పోషించారని తెలిపారు. జిల్లాలోని తరిగొప్పుల మండలం పదిలో వందశాతం ఫలితాలతో ప్రథమస్థానంలో నిలవడం చాలా సంతోషకరమన్నారు. విద్యార్థిని విద్యార్థులు కెరీర్‌లో ఉన్నత లక్ష్యాలను సాధించి స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆకాంక్షించారు. విద్యార్థిని విద్యార్థులు కమ్యూనికేషన్ స్కిల్స్, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అదేవిధంగా



తల్లిదండ్రులు విద్యార్థినులను ఉన్నత చదువులు చదివించాలని కోరారు. పదిలో ఉత్తమ ఫలితాలు సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులను జిల్లా యంత్రాంగం తరుపున అభినందించారు. అనంతరం పది ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులను వారి తల్లిదండ్రులతో పాటు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులను మెమోంటోలతో సత్కరించి ప్రశంసాపత్రాలను అందచేశారు. ఈ సమావేశంలో డీఈవో కె.రాము, జడ్పీ సీఈవో అనిల్‌కుమార్, డీఆర్‌డీవో మొగులప్ప, బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్, ఎస్సీ వెల్ఫేర్ అధికారి దయానందరాణి, డీపీవో వినోద్‌కుమార్, డీటీడీవో ప్రేమకళ, అన్నిమండలాల ఎంఎన్‌ఓలు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్‌లు, సంబంధిత సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దంచికొట్టిన వాన

*మొదటి పేజీ తరువాయి :*



దంచికొట్టింది. ముఖ్యంగా వరంగల్ పట్టణంలో విజృంభించింది. దీంతో ఎక్కడికక్కడ వరదనీరు నిలిచి పోయాయి. నగరంలోని పలు రోడ్డన్నీ జలమయమయ్యాయి. దీంతో పలుచోట్ల ట్రాఫిక్ అంతరాయం కలిగింది. మరో పక్క ఈదురు గాలులతో కూడిన వర్షం రావడంతో పలుచోట్ల చెట్టు, చెట్ల కొమ్మల సైతం విరిగిపడ్డాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలో విద్యుత్ వైర్లు తెగిపడి పలుచోట్ల కరెంట్ అంతరాయం కూడా ఏర్పడింది. ఉక్కపోతతో అల్లాడిన ప్రజలకు ఈ వర్షం కాస్త ఉపశమనం కలిగించగా, మరో వైపు జిల్లాలో మాత్రం రైతులకు తీరని ఆవేదన మిగిల్చింది. కల్లాలో ఆరోబోసుకున్న ధాన్యం, మిర్చి, మక్కలు తడిసి ముద్దయింది. మామిడి రైతులకు తీవ్ర నష్టం కలిగించింది. అలాగే వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం కట్రాల గ్రామ శివారులోని జాతీయ రహదారిపై భారీ వృక్షం కూలిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.

# బీఆర్ఎస్, బీజేపీల మధ్య చీకటి ఒప్పందం

**వరంగల్‌కు వారు ఏం చేయలేదు**
**భూకబ్జా రాయుడు అరూరి రమేష్**
**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**
**వర్షంలోనూ కొనసాగిన సీఎం పర్యటన**

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

కాంగ్రెస్‌ను ఓడించాలని బీఆర్ఎస్, బీజేపీలు మధ్య చీకటి ఒప్పందం కుదుర్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. వర్షంలోనూ మంగళవారం సాయంత్రం వరంగల్ నగరంలో ముఖ్యమంత్రి పర్యటన కొనసాగింది. ముందుగా హనుమకొండ చౌరస్తాలో ఆయన ప్రసంగించారు. అనంతరం వరంగల్ పోచమ్మమైదన్‌లో సీఎం మాట్లాడారు. పదేళ్ల రాష్ట్రంలో బీఆర్ఎస్, కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉండి వరంగల్‌కు వారు ఏమీ చేసింది లేదని ఆరోపించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను బొందపెట్టినట్టే కేంద్రంలో బీజేపీని కూడా బొందపెట్టాలని పిలుపునిచ్చారు. భూకబ్జా రాయుడు అరూరి రమేష్ గెలిస్తే మన బతుకులు ఆగమే అని.. మీ భూములను కూడా లాకుంటారని ఆయన హెచ్చరించారు. బీజేపీ, బీఆర్ఎస్ మాటల పార్టీలైతే, కాంగ్రెస్ చేతల పార్టీ అని తెలిపారు. మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రెండు చోట్ల ముఖ్యమంత్రి ప్రసంగంలో బీజేపీ, బీఆర్ఎస్‌ను తీవ్రంగా విమర్శించారు. కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, గండ్ర సత్యనారయణరావు, కేఆర్.నాగారాజు, రేవూరి ప్రకాశ్‌రెడ్డి, కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కవిత తదితరులు పాల్గొన్నారు.

